

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



నిజామాబాద్
కామారెడ్డి

శనివారం 7 డిసెంబర్ 2024 4 పేజీలు

### ఎలాంటి తప్పులు లేకుండా

# ఫైనల్ ఓటర్ లిస్ట్ సిద్ధం చేయాలి

## - తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి




సూర్య, కామారెడ్డి బ్యూరో

ఎలాంటి తప్పులు లేకుండా ఫైనల్ ఓటరు జాబితాను సిద్ధం చేయాలని తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం కామారెడ్డి కలెక్టరేట్ లో కలెక్టర్‌తో కలిసి ఈఆర్‌ఒలు, ఏఈఆర్‌ఒలు, సూపర్వైజర్ లు, బూత్ స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...చివరి ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా సిద్ధం చేయాలని అన్నారు. ప్రతీ సంవత్సరం భారత ఎన్నికల కమీషన్ ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదని, అందులో ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, సవరణలు, ఫోటోల మార్పు వంటివి సరిచేయవచ్చుని తెలిపారు. ఓటరు జాబితాను పరిశుభ్రంగా తయారుచేయడానికి ఇది ఒక సువర్ణావకాశం అని తెలిపారు. ఇంటింటి వెరిఫికేషన్ ద్వారా జాబితాను సవరించవచ్చని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటి పరిశీలన చేయాలని, ఆ పరిశీలనలో ఓటరు స్థానికంగా ఉన్నారా, మరణించారా, శాశ్వతంగా వెళ్ళిపోయారా, తాత్కాలికంగా వెళ్ళారా, ఫోటో లో మార్పులు చేయాలా అనేవి పరిశీలన చేయాలని అన్నారు. సూపర్వైజర్ లు ఓటరు జాబితాలను పరిశీలించాలని, (మిగతా 2లో)



### కామారెడ్డి అభివృద్ధికి

# 27 కోట్ల రూపాయలు మంజూరు

## - ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్

సూర్య కామారెడ్డి

కామారెడ్డి నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు గాను రూపాయలు మంజూరైనట్లు ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో మీడియా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమృత్ పథకం కింద ఉమ్మడి నిజాంబాద్ జిల్లాకు రూపాయలు 450 కోట్లు మంజూరు కాగా కామారెడ్డి జిల్లాకు 93 కోట్లతో పనులు చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు.కానీ ఈ నిధులను తామే మంజూరు చేయించామని చెప్పుకుంటున్నారని ఎమ్మెల్యే కె.వి.ఆర్ ఉద్దేశించి పేర్కొన్నారు. రాష్ట్రంలో 25 లక్షల ఇళ్లు నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. పదేళ్లలో సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఎందుకు పెట్టలేదని కేటీఆర్ ను ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం హిందూప్రియా, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పండ్లరాజు, మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు గూడెం శ్రీనివాస్ రెడ్డి,అధికార ప్రతినిధి గంగాధర్ (మిగతా 2లో)



### ప్రభుత్వ ఉద్యోగస్తులకు చెల్లించాల్సిన

# బకాయిలను వెంటనే చెల్లించాలి

- పోలీసులకు చెల్లించాల్సిన సరెండర్ లీవ్స్, టిఏ, డిఏ లు వెంటనే చెల్లించాలి.
- ప్రభుత్వ విరమణ పొందిన ఉద్యోగస్తులకు కూడా ప్రభుత్వం బకాయి పడింది
- రైతులను, విద్యార్థులను, జర్నలిస్టులను, మహిళలనే కాదు చివరికి ఉద్యోగస్తులను కూడా రేవంత్ ప్రభుత్వం మోసం చేస్తుంది.
- అసెంబ్లీ అయ్యే లోపు బకాయిలు చెల్లించకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తా
- కామారెడ్డి ఎమ్మెల్యే, బీజేఎల్పి ఉప నేత కాటిపల్లి వెంకట రమణ రెడ్డి

సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి 2లో




### జిల్లా పోలీస్ కార్యాలయంలో 2లో

# హోమ్ గార్డ్ రైసింగ్ డే వేడుకలు

సూర్య కామారెడ్డి



# అంబేడ్కర్ అడుగుజాడల్లో మోది పాలన

- ఆయన కలల సాకారం కోసం బీజేపీ పాటు పడుతుంది
- రాజ్యంగ నిర్మాణంలో అబేండ్కర్ పాత్ర వెల కట్టలేనిది
- కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి 2లో

సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి



# మాపై దయఉంచండి



**సూర్య, మోర్తాడ్**

గత మూడు నెలలుగా జీతభత్యాలు చెల్లించక పోవడం వల్ల కుటుంబ పోషణ భారంగా మారిందని, మాపై దయఉంచి వెంటనే జీతం డబ్బులు చెల్లించి ఆదుకోవాలని కోరుతూ గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు స్థానిక ఎం పి డి ఓ కు శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. మండల కేంద్రంలోని ఎం పి డి ఓ కార్యాలయం ముందు పారిశుద్ధ్య కార్మికులు వారి గోడును వెళ్ళగక్కారు. మండలం పరిధి వివిధ గ్రామాల నుండి కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కొద్దిసేపు కార్యాలయం వద్ద నిరసనలు తెలిపారు. అనంతరం ఒక ప్రకటన విడుదల చేశారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. వేతనాలు సరియైన సమయానికి ఇవ్వక పోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ప్రకటనలో తెలిపారు. వేతనాల విషయమై ఇటు అధికారుల చుట్టూ అటు గ్రామ పంచాయతీ సిబ్బంది చుట్టు తిరిగిన పట్టించుకోవడం లేద న్నారు. నెలసరి జీతం ఇవ్వకుంటేనే కుటుంభం గడవని పరిస్థితులు ఉన్నాయన్నారు. అలాంటిది మూడు నెలలుగా జీతాలు చెల్లించకుంటే మా పరిస్థితి ఏ విధంగా ఉంటుందో అర్థం చేసుకో వాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా గ్రామ కార్యదర్శులు మాత్రం జీతభత్యాలు చెల్లించకుండా జీతభత్యాల చెక్కులు పంపామని రాగానే జీతాలు చెల్లిస్తామని చెబుతూ కాలయాపన చేస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరూ ఈ విధంగా తప్పించుకుంటే మా గోడు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదన్నారు. జీతాలు లేక చాలా కష్టంగా ఉందని గ్రామ కార్యదర్శులపై ఒత్తిడి తెస్తే మేము ఏమి చేయలేమని పనిచేస్తే చేయండి లేదంటే మానుకోండి అని చేతులెత్తేశారన్నారు. అంతేకాకుండా కార్మికులు పనిచేసే ప్రదేశాలలో రక్షణ కోసం శానిటేషన్ సామగ్రిని ఇప్పించాలని కోరారు. జిల్లా కలెక్టర్ స్పందించి పెండింగ్లో ఉన్న జీతభత్యాలు వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కార్మికులు వేడుకున్నారు. ఈ కార్యక్రమం లో వివిధ గ్రామ పంచాయతీ కార్మికులతో పాటు కార్మికులకు మద్దతుగా నిరసన కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం

**సూర్య, భీమ్‌గల్**



బీఆర్ఎస్ చేసిన ఆర్థిక కుంభకో ణాన్ని సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యం లో కాంగ్రెస్ ప్రభుత్వం సరిదిద్దుతు ప్రజలకు సంక్షేమ పథకాలు అమ లు చేస్తుందని బాల్కొండ నియోజ కవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ అన్నారు.ప్రజాపాలన విజయోత్సవాల సందర్భం గా భీమ్‌గల్ మండల కేంద్రంలో రైతు,మహిళా సదస్సు కార్యక్రమం నిర్వ హించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హమ్దాన్,బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడాది కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన విజయాల గురించి వారు వివరించారు. బీఆర్ఎస్ చేసిన అప్పులకు వడ్డీ చెల్లిస్తూ, సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, అందులో భాగంగానే భీమ్‌గల్ పట్టణంలోని మహిళల సంఘాలకు రూ.1 కోటి 80 లక్షల లోన్లు ప్రభు త్వం మంజూరు చేసిందన్నారు. భీమ్‌గల్ మున్సిపాలిటీని అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటానని ముత్యాల సునీల్ కుమార్ తెలిపారు. రానున్న నాలుగు సంవత్సరాల కాలంలో ప్రజా ప్రభుత్వం ప్రజలకు మరింత అందు బాటులో ఉండి సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. అనంతరం చైర్మన్ తాహేర్ బిన్ హమ్దాన్ భీమ్‌గల్ తో ఉన్న సంబంధాన్ని గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండలంలోని నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇష్ట రాజ్యాంగ లేఔట్లు చేస్తే ఊరుకునేది లేదు

**- కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి**

**సూర్య, కామారెడ్డి**



కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని ఇష్టారాజ్యంగా దేవాట్లు చేస్తే సహించేది లేదని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు శుక్రవారం ఆయన టిపిఒ గిరిధర్ తో పాటు నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఉన్న సౌకర్యాలను డ్రైనేజీలు మౌలిక సదుపాయాలను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి పట్టణంలో గార్డెన్ నుంచి లింగాపూర్ వరకు పల్లె నుంచి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వెనుక నుంచి కామారెడ్డి సబ్ స్టేషన్ వరకు లేఔట్లను పరిశీలించామన్నారు. దేవునిపల్లి పరిధిలో హై టెన్షన్ వైర్ల కింద 83 ఫీట్ల రోడ్డు తప్పనిసరిగా ఉండాలని లేనియెడల అధికారులు. వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఆయన వెంట టిపిఒ గిరిధర్ ఇతర అధికారులు ఉన్నారు.

## కరెంట్ షాక్‌తో మహిళ మృతి

**సూర్య, ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలం లోని సాతెల్లి గ్రామానికి చెందిన ఎరుకల లక్ష్మి ఇనుప రేకులతో వారి ఇంటి స్లాబ్ కు కరెంటు సప్లై చేసే సర్వీస్ వైరు ఇంటి స్లాబ్ సలాకులకు తగలడం వల్ల పై ఉన్న ప్లాస్టిక్ తొలగిపోవడంతో కరెంట్ షాక్ లక్ష్మికి తగలడంతో బాత్రూంలో పడిపోయినదని వెంటనే ఆమెను ఎల్లారెడ్డి గవర్నమెంట్ హాస్పిటల్ కి తరలించగా అక్కడ డాక్టర్ పరిశీలించి అప్పటికే లక్ష్మీ చనిపోయినదని శుక్ర వారం లక్ష్మీ భర్త రవి ఫిర్యాదు, మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎల్లారెడ్డి పోలీసులు తెలిపారు.

## వ్యక్తిపై కేసు నమోదు చేసిన పోలీసులు

**సూర్య, ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండల పరిధిలోని మీసాన్ పల్లి గ్రామానికి చెందిన ఏగుల నర్సింలు, మరి ప్రకాష్ ఇద్దరు కలిసి మూడు సంవత్సరాల క్రితం అవధూత సుందర్ అనే వ్యక్తి వద్ద ఒక ఎకరం రెండు గుంటల భూమిని కొనుగోలు చేశారు. కొనుగోలు చేసిన భూమి లో కోళ్ల ఫారం ని నడుపుతున్నారు. హాజీపూర్ గ్రామానికి చెందిన సభవత్ సురేందర్ అనే వ్యక్తి ఈ నెల 5న సాయంత్రం నాలుగు గంటలకు మేము కొన్న భూమిలోకి అక్రమంగా ప్రవేశించి దౌర్జన్యంగా లెవెలింగ్ చేస్తూ భూమి చుట్టూ ఉన్న కంచెను ధ్వంసం చేసినాడు. ఇట్టి విషయంతెలుసుకుని అడగడానికివెళ్లిన నర్సింహులను ఇష్టం వచ్చినట్టు బూతుల మాటలు తిట్టి బెదిరించినాడని ఏగుల నర్సింలు శు క్రవారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. బాధితుని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపినారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**సూర్య, ఎల్లారెడ్డి**



హవేలీ ఘన్పూర్ మండలం లోని పోచంరాల్ తండాకు చెందిన మెగావత్ విట్టల్ అదే గ్రామానికి చెందిన రామా వత్ దేవి సింగ్‌తో కలిసి సెంట్రింగ్ పనుల నిమిత్తమై వారి గ్రామం నుండి ఎల్లారెడ్డి కి అతని బైక్ పై విట్టల్ తోకలిసి వస్తుండగా ఎల్లారెడ్డి మండల కేంద్రంలో లక్ష్మీ టాకీస్ వద్ద దేవి సింగ్ తన బైక్ ను అతివేగంగా నడిపి అదుపుతప్పి విట్టలను కింద పడవేయగా తీవ్ర గాయాల పాలైన విట్టల్ ఎల్లారెడ్డి ఆసుపత్రిలో చనిపోగా మృతుని కొడుకు రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపినారు

## అంబేద్కర్‌కు జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ నివాళులు

**సూర్య, కామారెడ్డి**



కామారెడ్డి జిల్లా కేంద్రంలో శుక్రవారం రోజున అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ పక్షాన కౌన్సిలర్ మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పాక జ్ఞానేశ్వరిరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కి వర్ధంతి సంద ర్భంగా నివాళులు అర్పించిన కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు/మున్సిపల్ కౌన్సిలర్ పాక జ్ఞానేశ్వరి రవి ప్రసాద్ గంగపుత్ర భారీ సంఖ్యలో మహిళలతో ఇతర మహిళాప్రతినిధులు పాల్గొన్నారు.

### పుట్టు పంచల కార్యక్రమంలో పాల్గొన్న

## మాజీ మున్సిపల్ చైర్మన్, సొసైటి డైరెక్టర్

**సూర్య, ఎల్లారెడ్డి:**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని 5 వార్డు మాసన్ పల్లి గ్రామానికి చెందిన తలారి సతీష్ (ఎల్లారెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ) కుమారులైనా కవల పిల్లలకు పుట్టు పంచల కార్యక్ర మం ను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం కు మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, అధికార ప్రతినిధి , సొసైటీడైరెక్టర్ నాగం గోపీకృష్ణ లుహాజరై చిన్నారులను ఆశీర్వదించారు.కార్యక్రమంలో, మాజీ జెడ్పీటీసి సామెల్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,సొసైటి మాజీ చైర్మన్ బొంతల సాయిలు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అజార్ ఖాద్రి, మత్తమాల గ్రామ అధ్యక్షులు సాల్మన్ తదితరులున్నారు.

## సెరికల్చర్ ఫామ్ సందర్శించిన విద్యార్థులు

**సూర్య, కామారెడ్డి**




తెలంగాణ యూనివర్సిటీ దక్షిణ ప్రాంగణంలోని జంతుశాస్త్ర విభాగానికి చెందిన ప్రథమ, ద్వితీయ విద్యార్థులు తమ అకాడమిక్ ఫీల్డ్ వర్క్ హాండ్స్ ఆన్ ట్రైనింగ్ ఆన్ సెరికల్చర్ లో భాగంగా జిల్లా సెరికల్చర్ అధికారి ఐలయ్య ఆధ్వర్యంలో శుక్రవారం పాల్వంచలోని సెరికల్చర్ ఫామ్ ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధికారి ఐలయ్య విద్యార్థులకు పట్టు పరిశ్రమల నిర్వహణ, పట్టు పురుగుల పెంపకం, మల్బరీ కల్చర్ మొదలైన అంశాలపై క్షేత్రస్థాయిలో అవగాహనతో పాటు, నైపుణ్యాలను పెంపొందించుకునేలా తర్ఫీదుని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు నాగేందర్, నర్సింలు, రైతు కళ్యాణ్, జంతు శాస్త్ర విభాగ అధ్యాపకులు డాక్టర్ సునీల్ కుమార్, విజయ్ కుమార్, శ్రీకాంత్, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమాలు

**సూర్య, కమ్మర్పల్లి**



కమ్మర్పల్లి మండల కేంద్రంతో పాటు మండలంలోని ప్రతి యొక్క గ్రామంలో మహనీయులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతిని స్మరించుకుంటూ శుక్రవారం రోజున ప్రతి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి అంబేద్కర్ నినాదాలతో పాటు అతని దేశానికి చేసిన గొప్ప త్యాగ పోరాటాలను గుర్తు చేసుకోవడం జరిగింది.మరియు రాత్రి సమయంలో ప్రతి గ్రామంలో కొవత్తులతో,అంబేద్కర్ నినాదాలతో ర్యాలీ కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామంలోని అంబేద్కర్ నాయకులు, సంఘ సభ్యులు, యూత్ సభ్యులు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## ఎస్సి వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి

**-కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రూసేగాం భూమయ్య**

**సూర్య, కామారెడ్డి**



ఎస్సీ వర్గీకరణ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని జిల్లా అధ్యక్షులు రూసేగాం భూమయ్య ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో బైక్ యాత్ర నిర్వహిం చారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీ ఎస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులురూసేగం భూమయ్య మాట్లాడుతూ తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలని కోరుతూ జిల్లా కేంద్రంలో బైక్ యాత్ర నిర్వహించడం జరిగిం దని , కామారెడ్డి జిల్లా మొత్తం ప్రతి ప్రతి గ్రామ గ్రామ తిరుగుతూ ఎస్సీ వర్గీకరణ చేయాలని దళితులను ఐక్యం చేస్తూ ఎస్సీ వర్గీకరణ వెంటనే చేయాలని మాదిగ మాదిగ ఉపకులాలు అందరికీ తెలిసే విధంగా ఎస్సీ వర్గీకరణ చేస్తే మాదిగ మాదిగ ఉప కులాలు మన యొక్క ఉద్యోగాలు సాధించుకుంటామని ఎస్సీ ఉపకులాల వర్గాలకు తెలిసే విధంగా ఈ బైక్ యాత్ర ద్వారా తెలియడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వివిధ మండలాల అధ్యక్షులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ఉచితంగా కంటి వైద్య పరీక్షలు

**సూర్య, రెంజల్**

గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించాలని ఉద్దేశంతో బోధన్ లయన్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా కంటి వైద్య పరీక్షలను నిర్వహించినట్లు క్యాంప్ ఇంచార్జ్ హనుమంతరావు తెలిపారు. శుక్రవారం రెంజల్ మండలంలోని కందకుర్తి గ్రామంలోని ప్రజలకు ఉచితంగా లయన్స్ క్లబ్ బోధన్ వారి ఆధ్వర్యంలో ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా సుమారు 20 మందికి మోతి బిందు గుర్తించినట్లు డాక్టర్ సతీష్ తెలిపారు. వీరికి ఉచితంగా మందులు అందించి సోమవారం రోజున కంటి ఆపరేషన్ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ సిబ్బంది సురేష్, అన్వర్, స్థానికులు సిరాజ్, రవీందర్ బాబు, రాము గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను సాధించడమే ఆయనకు అందించే నిజమైన నివాళి

## - డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కిష్టయ్య

**సూర్య కామారెడ్డి**



భారత స్వతంత్ర సమరయోధుడు,రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఈరోజు ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల కామారెడ్డి లో ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ఉద్దేశించి కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే కిష్టయ్య మాట్లాడుతూ సమాజంలో మార్పు, కొత్తదనం మానవులుగా బతకటానికి పోరాడాలని.సమాజ మార్పు కోసం,నవ సమాజ స్థాపన కోసం అంబేద్కర్అహర్నిశలు తప్పించారని,విలువల కోసం ఆధునిక సమాజం కోసం,స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం ఆధునిక విలువలతో కూడిన సమాజం కోసం ప్రయత్నించిన విశ్వ మానవుడు అని తెలిపారు.పారిశ్రామిక విధానం, వ్యవసాయ విధానం,స్త్రీలకు ఆస్తి హక్కు ఇతర హక్కులు ,రిజర్వ్ బ్యాంకు సృష్టి విషయంలో కీలక పాత్ర పోషించినదని, గాంధీ, నెహ్రూ లాగే అంబేద్కర్ కూడా కీలక భూమిక పోషించిన జాతీయ నాయకుడు,సామాజిక సమానత్వ యోధుడని కొని ఆడారు. అంబేద్కర్ ఆశయాలను సాధించడమే ఆయనకు మనం ఇచ్చేనిజమైన నివాళి అని తెలిపారు.వందేళ్ళ భారతదేశ సామాజిక, సాంఘిక, రాజకీయ, ఆర్థిక పరిణామాన్ని అధ్యయనం చేయడం అంబేద్కర్ జీవిత చరిత్ర అధ్యయనం చేసినట్టే అని,అన్ని రకాల అణిచివేత లకు అవమానాలకు, వెలివేతలకు గురి అయిన బలహీనుల పట్ల సమాజా నికి గురుతురమైన బాధ్యత ఉంది అంటూ, ఆయా వర్గాల ఉన్నతికి సమా జంలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహిం చాలని అంబేద్కర్ జీవితం మనకు తెలియజేస్తుంది. విద్యాశక్తి, సంఘటిత శక్తి,న్యాయ శక్తి మూడు అంచెలలో సహజ న్యాయ సూత్రాలు ఉండాలని, అంబేద్కర్ ఆశయం వారి ప్రేరణతో ఆలోచనను అంది పుచ్చుకొని ప్రతి ఒక్కరు ఈ మార్గంలో నడవా లని వక్తలు ఉద్బోధించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే.కిష్టయ్య, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ పి. విశ్వప్రసాద్, యు.జి.సి కోఆర్డినేటర్ డాక్టర్ గణేష్, అధ్యాపకులు డాక్టర్ దినకర్ రాములు, డాక్టర్ జి శ్రీనివాసరావు డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్ ,పర్వీన్ ఫాతిమా, ఉమాదేవి,నవీన్ మారుతి ,స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మస్థైర్యం కోల్పోకుండా సాధారణ విద్యార్థులతో పోటీపడి చదవాలి

**సూర్య, లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో శక్రవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి షౌకత్ అలీ మాట్లాడుతూ దివ్యాంగులు మనోధైర్యం కోల్పోకుండా చదువులో ఆత్మస్థైర్యంతో రాణించాల న్నారు.పాఠశాలలో దివ్యాంగులకు ప్రత్యేక ఉపాధ్యాయులు చేసే బోధన శ్రద్ధతో వినాలన్నారు. సాధారణ విద్యార్థులతో పోటీపడి మంచి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని పేర్కొన్నారు.తమ పిల్లలపై తల్లి,దండ్రులు ప్రత్యేక చొరవ చూపి మనోధైర్యాన్ని అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మణికంఠ,మౌనిక,రాణి, గంగాధర్,ఐఆర్పి అశ్విని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులు

**సూర్య .బీర్కూర్.**



అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బీర్కూరు పట్టణ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ సంఘము అధ్యక్షుడు కోరిమే రఘు మాట్లాడుతూ రాజనీతిజ్ఞుడు, కుల వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసిన భారతరత్నుడని ఆయన కొనియాడారు. నివాళులు అర్పించిన వారిలో మూఢ సంజు, పండరి, బస్వంత్, పిడుగు బస్వంత్, సంగమేశ్వర్, ప్రసాద్, అశోక్, తదితరులు ఉన్నారు.

## అండర్ 14 క్రికెట్ పోటీలకు రాజంపేట వాసి ఆముదా మణికంఠ ఎంపిక

**సూర్య కామారెడ్డి/ రాజంపేట**



అండర్ 14 క్రికెట్ పోటీలునిర్వహిస్తుండగా రాజంపేట కేంద్రానికి చెందిన ఆముద మణికంఠ ఎన్ని కావడం కామారెడ్డి జిల్లాకే గర్వకారణం అని పలువురు క్రికెట్ క్రీడా అభిమానులు పేర్కొంటున్నారు. కామారెడ్డి జిల్లా వాసి అండర్ 14 కు క్రికెట్ కు ఎంపికహైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అండర్ 14 రాష్ట్ర వ్యాప్త క్రికెట్ పోటీలకు నిజామాబాద్ జిల్లా తరపున రాజంపేట మండల కేంద్రానికి చెందిన ఆముద మణికంఠ ఎంపిక అయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న క్రికెట్ పోటీలలో నిజామాబాద్ జిల్లా తరఫున తను ఎంపిక అయినందుకు ఎంతో సంతోషంగా ఉందని ఆముదం మణికంఠ తెలిపారు. ఈ విషయమై మణికంఠ తల్లిదండ్రులు ఆ కుమారుడు రాష్ట్రస్థాయిలో ఆడడం మాకెంతో గర్వకారణం అని వారు పేర్కొన్నారు.

## వాహనాలు తనిఖీ చేసిన పోలీసులు

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో శుక్రవారం స్థానిక అంబేద్కర్ చౌక్ వద్ద సాయంత్రం 6:30 ప్రాంతంలో ఎస్ ఐ బొజ్జ మహేష్ ఆధ్వర్యంలో ఎఎస్ఐ సిద్ధిక్ , పోలీసులతో వాహనాలు తనిఖీ చేశారు.ఈ తనిఖీలు భాగంగా ఎస్సై బొజ్జ మహేష్ మాట్లాడుతూ వాహనాలపై పెండింగ్ ఛాలన్స్ ఉన్న వాహనాల సరైన పత్రాలు వెంట ఉంచుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని వాహనదారులకు సూచించారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

**సూర్య- బిక్కనూర్**



విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని నాణ్యతతో కూడిన విధంగా అందించాలని, రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలు జోష్నా రెడ్డి మధ్యాహ్న భోజననిర్వాకులకు ఆదేశించారు. శుక్రవారం మండలంలోని బస్వాపూర్, సిద్ధి రామేశ్వర్ నగర్ గ్రామ శివారులో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలలో ఉన్న భోజనశాలలను పరిశీలించారు. ఈ సందర్భంగా భోజనశాలలను శుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలల్లో అందుతున్న భోజన వివరాలను అడిగి తెలుసుకున్నారు. వంటలలో ఉపయోగించే నూనె, ఇతర నిత్యవసర సరుకులు కల్తీ కాకుండా నాణ్యమైన కూరగాయలను ఉపయోగించాలని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా వనరుల అధికారి రాజా గంగారెడ్డి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న భోజన నిర్వాహకులు విద్యార్థులు పాల్గొన్నారు

## నేడు నాగిరెడ్డి పేటకు మంత్రి జూపల్లి కృష్ణారావు రాక

**సూర్య నాగిరెడ్డి పేట్**



నాగిరెడ్డి పేట మండలానికి శనివారం రాష్ట్ర పర్యాటక , ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు , ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావులు విఛేస్తున్నట్టు మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్ , ప్రధాన కార్యధర్శి కిష్టయ్య లు తెలిపారు. మండలంలోని తాండూర్ గ్రామంలోని అతిపురాతన ఆలయమైన త్రిలింగేశ్వరాలయాన్ని, పోచారం ప్రాజెక్టును మంత్రి సందర్శించనున్నట్లు వారు తెలిపారు. మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను వారు కోరారు.

## రాజంపేట మండల గ్రామ సంఘంలో జెండర్ ప్రతిజ్ఞ కార్యక్రమం

**సూర్య రాజంపేట**




రాజంపేట మండలంలోని స్థానిక గ్రామ సంఘంలో డిపిఎం రమేష్ బాబు ఆధ్వర్యంలో సభ్యురాళ్లతో జెండర్ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాల్య వివాహాలను అరికట్టడం అవసరమని, ప్రతి ఒక్కరూ దీని కోసం కృషి చేయాలని పిలుపు నిచ్చారు .అదేవిధంగా, ప్రజాపాలన వారోత్సవాల సందర్భంగా ప్రతి మహిళ ఎంటర్ప్రెన్యూర్గా ఎదగాలని, ఆర్థికంగా, సామాజికంగా, ఆరోగ్యపరంగా విజయాలు సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం సాయిలు, మండల సమైక్య అధ్యక్షురాలు లక్ష్మి, సిసి శ్రీనివాసు, సభ్యులు పాల్గొన్నారు. మహిళల సాధికారత కోసం చేస్తున్న ప్రయత్నాలకు అందరూ అంగీకారం తెలిపారు.ఇలాంటి కార్యక్రమాలు గ్రామీణ మహిళల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో ఎంతో సహాయకారిగా ఉంటాయని అధికారులు అభిప్రాయపడ్డారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుక

**సూర్య మాక్లూర్**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 68 వ,వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.శుక్రవారం మండలంలోని చిక్లీ గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భారత దేశంలోని ప్రతి ఒక్కరికి సమన హక్కులను కల్పించేందుకు రాజ్యాంగాన్ని రచించిన మహానీయుడని కొనియాడారు.బడుగు బలహీన వర్గాలకు ,స్త్రీలకు,చట్టంలో సమాన హక్కులను కల్పించిన ఘనత అంబేద్కర్ దే అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కారం నవీన్,ఎడ్ల సుధాకర్,గంగాధర్,షబ్బీర్,భోజన్న,కంఠం రమేష్,సతీష్,దేవేందర్, మహేష్,నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఓటు నమోదు చేసుకోవాలి

**సూర్య ,భీమ్‌గల్:**



గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ గా నమోదు చేసుకోవాలని బీఆర్ఎస్ నాయకుడు రాజారామ్ యాదవ్ అన్నారు.శుక్రవారం ఆయన భీమ్‌గల్ మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో తిరుగుతూ ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్యంలో ఓటు అనే ఆయుధాన్ని వినియోగించగలరని వ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొనకంటి నర్సయ్య,మున్సిపల్ కౌన్సిలర్ మూత లింబాద్రి,మున్సిపల్ కోప్షన్ పర్స నవీన్,రాగుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మాపూర్ గ్రామస్తుల సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తా

### -కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామానికి శుక్రవారం ఎల్లారెడ్డి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా సందర్శించగా గ్రామస్తులు తమ సమస్యలను ఆయనతో విన్నవించారు అందుకు ఆయన స్పందించిన సాయిబాబా మీ గ్రామ సమస్యలను ఎమ్మెల్యే మదన్మోహన్ దృష్టికి తీసుకెళ్లి తగిన పరిష్కారం కలిగేలా చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో లక్ష్మాపూర్ గ్రామస్తులు, గ్రామ కమిటీ అధ్యక్షులు నాయక్ సాయిలు ,డైరెక్టర్ నగేష్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య, లింగంపేట్**



మండలంలోని పలు గ్రామాల్లో కళ్యాణి లక్ష్మి చెక్కులను లింగంపేట్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు కాంగ్రె స్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారగౌడ్ పంపించేశారు. శుక్రవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ ఆదేశానుసారం మండలంలోని బానాపూర్,నల్లమడుగు, కొయ్య గుండు తండా ఒంటరిపల్లి గ్రామాల్లో 23 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 23 లక్షల 2 వేల 6 వందల 68 రూపాయల చెక్కులను వారి ఇంటింటికి వెళ్లి కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు వంజరి ఎల్లమయ్య,సాయికుమార్,కాంగ్రెస్ నాయకులు దూరిశెట్టి అశోక్,కొడ రవి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్,మండల యూత్ అధ్యక్షులు సుప్పాల రాజు,లింగంపేట్ టౌన్ అధ్యక్షులు ప్రసాద్ గౌడ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్, లక్ష్మీనారాయణ,శివలాల్,పాల్గొన్నారు.

## లింగంపేటలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**సూర్య ,లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలో అంబేద్కర్ వర్ధంతిని సంఘ నాయకులు ఘనంగా నిర్వ హించారు.శుక్ర వారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా దళిత నాయకులు అంబే ద్కర్ దేశానికి చేసిన సేవలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముదాం సాయిలు, అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి వివేకానంద సంఘ సభ్యులు మూదాం స్వామి చెన్నం సాయిలు తదితరులు పాల్గొన్నారు.